'బీసీ బంధు'ను కొనసాగించాలి

మన్సూరాబాద్, జనవరి 10: చేతి వృత్తిదారులకు చేయూతని చ్చేందుకు గత ప్రభుత్వం ప్రవేశపె ట్టిన బీసీ బంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం యథావిధిగా అమలు చేయాలని నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, వంశరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు శ్యామల యాద గిరి కోరారు. వంశరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు, జైపురికాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్యామల యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం జైపురికాలనీలో బీసీ చేతి వృత్తిదా రుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. గత ప్రభుత్వం బీసీ బంధు పథకం లబ్ధిదారులను ఎంపిక చేసిందని.. ఎన్నికల కోడ్ రావడంతో చెక్కుల పంపిణీ ప్రక్రియ నిలిచిపోయిందని తెలి పారు. ఈ పథకం ఎంతో మంది చేతి వృత్తిదారులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ముడి సరుకులు, యంత్ర పరికరాల కొనుగోలుకు చేయూతనిస్తున్న బీసీ బంధు పథకాన్ని అమలు చేసేం దుకు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించాలని డిమాండ్ చేశారు. చేతి వృత్తులపైన ఆధారపడిన కులాలకు, ఎంబీసీ కులాలకు జీవనోపాధి కల్పించే పథ కానికి రాబోయే బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దుబాయ్ నరసింహులు, నాయ కులు మావిల్ల సాయి, పగిడిమర్రి శంకర్, మనోజ్‌గౌడ్, శ్రీనివాస్, యాదిలాల్, వేణుగోపాల్, కస్తూరి అశోక్, నర్సింహ యాదవ్, శివకు మార్ యాదవ్, కిరణ్‌గౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

దుమ్మెత్తిపోస్తున్న రోడ్డు

- నత్తనడకన మన్‌సాన్‌పల్లి రోడ్డు పనులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, ప్రజలు
- పనులు పూర్తి చేయాలని వేడుకోలు

మహేశ్వరం, జనవరి 10: చక్కని దారు లంటే ప్రగతికి మార్గమని చెబుతారు.. కానీ అదే పాపమో మన్‌సాన్‌పల్లి నుంచి నాగారం వెళ్లే రహదారి దుమ్మెత్తిపోస్తుంది. రెండు కిలో మీటర్ల మేర కంకర తేలి వాహనదారులు నిత్యం నరకం అనుభవిస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదు. మన్‌సాన్‌పల్లి నుంచి నాగారం వెళ్లే రహదారి పనులు ప్రారం భమై నెలల గడుస్తున్నా.. అధికారులు, ప్రజా ప్రతినిధుల అలసత్వంతో రోడ్డు పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఈ రోడ్డు మీదుగా నిత్యం వేలాది వాహనాలు ప్రయా ణిస్తుంటాయి. దాదాపు రెండు కిలోమీటర్ల మేర కంకర తేలి దుమ్మురేగుతుండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పలు మార్లు వాహనదారులు ప్రమాదాలకు గురికా వడంతో తీవ్ర గాయాలయ్యాయి. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గతంలోనే నిధులు మంజూరు చేసి పనులు త్వరగా పూర్తి చేయా లని సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చినా.. నెలల కొద్ది రోడ్డు పనులు నిలి చిపోవడంతో అధికారులపై ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధి కారులు నిద్రమత్తును వీడి పనులను పూర్తి చేయాలని ప్రజలు వేడుకుంటున్నారు.

దుమ్మ రేగుతున్న మన్‌సాన్‌పల్లి నుంచి నాగారం వెళ్లే రహదారి

త్వరలోనే పూర్తి చేస్తాం..

దాదాపు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణ పనులు కొన్ని రోజుల నుంచి నిలి చిపోయాయి. కొంతమేర నిధుల కొర తతో పనులు కాస్త ఆలస్యంగా జరుగుతు న్నాయి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా త్వరలోనే పనులు పూర్తి చేసేవిధంగా సంబంధిత కాంట్రాక్టర్‌కు ఆదేశాలిస్తాం.

- డీఈ సీతారామయ్య

తరచూ ప్రమాదాలు..

మన్‌సాన్‌పల్లి నుంచి నాగారం మీదుగా శంషాబాద్‌కు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్ మధ్యలో నిలిపేశారు. రహదారిపై కంకర తేలి డస్టు ఉండటంతో విపరీతమైన దుమ్ము వస్తుంది. అనేకమార్లు వాహనదారులకు ప్రమాదాలు జరిగాయి. రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలిచ్చినా.. పనులు ముందుకు సాగటం లేదు. ప్రజల ఇబ్బందులను దృష్టితో పెట్టుకొని రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కంది అరుణ రమేశ్, మన్‌సాన్‌పల్లి సర్పంచ్

పట్టాలు ఇచ్చారు.. ఇండ్లు ఇవ్వండి

సబితాఇంద్రారెడ్డికి లబ్ధిదారుల వినతి

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మహిళలు

ఆర్కేపురం, జనవరి 10 : డబుల్ బెడ్ రూమ్ పట్టాలు ఇచ్చారని.. వెంటనే ఇండ్లు ఇవ్వాలని మహేశ్వరం నియోజకవర్గం డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు డిమాండ్ చేశారు. సరూర్‌నగర్ డివిజన్‌కు చెందిన పలు వురు డబుల్ రెడ్ రూమ్ లబ్ధిదారులు బుధ వారం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న తమకు డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు జరిగిందని.. ఎన్ని కల కారణంగా పొజీషన్ చూపించలేదని తెలి పారు. స్థానిక ఎమ్మెల్యేగా మీరు చొరవ తీసు కొని తమకు కేటాయించిన డబల్ బెడ్ రూమ్ పొజీషన్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మంజుల, సక్కు బాయి, ఉమారాణి, సంధ్య, హైమావతి, శోభారాణి, శ్రావణి తదితరులు ఉన్నారు.

ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో అంక్షింతలు పంపిణీ

శ్రీరాముని అంక్షింతలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట, జనవరి 10: మూసారాంబా గ్‌లోని ఈస్ట్ ప్రశాంత్‌నగర్‌లో కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్యనుంచి వచ్చిన శ్రీరాముని స్పర్శ అంక్షింతల పంపిణీ కార్య క్రమాన్ని నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘ నాయకులు, రామ భక్తులతో కలిసి గడప గడపకు స్వామివారి అంక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమసంఘ నాయకులు అంజయ్య, రవీం దర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కిరణ్, ప్రవీణ్, డివిజన్ నాయకులు గౌర దేవేందర్, యశ్వంత్, రాజు, ఉమేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శషాంకకు వినతి పత్రం అందజేస్తున్న మహేశ్వరం, కందుకూరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు

మహేశ్వరం/కందుకూరు, జనవరి 10: దళి తబంధు నిధులను తక్షణమే విడుదల చేయా

జిల్లా కలెక్టర్ శశాంకకు వినతిపత్రం అందజేసిన లబ్ధిదారులు

లని కోరుతూ మహేశ్వరం, కందుకూరు మండలాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు బుధవారం కలెక్టర్ శషాంకకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, ఎంపీ టీసీ దేవేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆనందం, ఎస్సీ సెల్ మహేశ్వరం మండల అధ్యక్షుడు బుసగల్ల జంగయ్య, బీఆర్ఎస్ పార్టీ కందుకూరు మండల ఎస్సీ విభాగం అధ్య క్షుడు గుయ్యని సామయ్య, చంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు సత్తయ్య, వెంకటయ్య, నాయ కులు పారిజాతం, ధార జంగయ్య, లబ్ధిదా రులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టరును కలిసిన జంగారెడ్డి

రంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ శశాంకను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, యువ నాయ కులు సభావత్ నరేందర్ తదితరులు.

- కందుకూరు, జనవరి 10

క్యాలెండర్ ఆవిష్కరణ

లక్ష్మీ గణపతి దేవస్థానం నూతన సంవ త్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చండీ ఉపాసకులు రెవల్లె రాజశర్మ, దేవస్థానం ధర్మకర్త వినాయకరావు, చైర్మన్ కార్తిక్ శర్మ.

- కందుకూరు, జనవరి 10

21 నుంచి 25 వరకు బ్యాడ్మింటన్ పోటీలు

మలక్‌పేట, జనవరి 10: దిల్‌సుఖ్‌నగర్ షటిల్ ప్లేయర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఎస్‌బీహెచ్ కాలనీలోని దిల్‌సుఖ్‌నగర్ షటిల్ కోర్టులో ఈనెల 21 నుంచి 25 వరకు ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిం చనున్నట్లు అసోసియేషన్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 19, 35, 50 ఏండ్ల వయస్సు వారికి మూడు విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 19 లోపు పేర్లను నమోదు చేయించుకోవాలని, అందుకు సెల్ నం. 9866331280 సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఆర్టీసీకి ప్రభుత్వం పెద్దపీట

కాచిగూడ, జనవరి 10: ఆర్టీసీ ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హైదరాబాద్ ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కాచిగూడ డిపో లో బుధవారం ఉద్యోగ, కార్మికులకు వనభోజనల మహోత్సవా లకు వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రిజినల్ మేనేజర్ బి.వరప్రసాద్, డిప్యూటీ ఆర్.ఎం జగన్, కాచిగూడ రైల్వేస్టేషన్ డైరె క్టర్ బాలాజీ, కాచిగూడ డిపో మేనేజర్ టి.రఘు, రైల్వే సీహెచ్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, డిపో సీఐ శ్రీనివాస్, రాములుతోపాటు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

అత్యధిక యువత భారత్‌లోనే..

మలక్‌పేట, జనవరి 10: అత్యధిక యువత భారతదేశంలోనే ఉన్నదని రాష్ట్ర మాజీ ఇన్ఫర్మేషన్ కమిషనర్ దిలీప్‌రెడ్డి తెలిపారు. స్వామి వివేకానంద జయంతిని పురస్క రించుకొని బుధవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహిం చిన 'యువ' జాతీయ యువత దినోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అవంతి విద్యాసంస్థల హెచ్ఆర్ డైరెక్టర్ జయప్రద, ప్రిన్సిపాల్ అప్పారావు అందజేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 10: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11కేవీ అక్బర్‌బాగ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు, 11కేవీ ఆర్యసమాజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ అబ్బాస్ వాటర్ ట్యాంక్, 11కేవీ కోమటివాడి ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

క్రీడలకు పెద్దపీట

కందుకూరులో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ మాజీ చైర్మన్ సరికొండ మల్లేశ్

కందుకూరు, జనవరి 10: క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పీఏసీఎస్ మాజీ చైర్మన్ సరికొండ మల్లేశ్ తెలిపారు. బుధవారం కందుకూరు గ్రామంలో యువ కులు నిర్వహిస్తున్న కందుకూరు సీజనల్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లా డారు. యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపా లని కోరారు. ఈ కార్యక్రమంలో సురుసాని జైపాల్‌రెడ్డి, ఉదయ్ ముదిరాజ్, క్రీడాకారులు, నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కాచిగూడ, జనవరి 10: తెలం గాణ ప్రైవేటు జూనియర్ కళాశాల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ హైద రాబాద్ జిల్లా నూతన కార్యవ ర్గాన్ని బుధవారం బర్కత్‌పురలోని రత్నా జూనియర్ కళాశాలలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.ఉమాశంకర్, ప్రధాన కార్యద ర్శిగా పి.సుధాకర్‌రెడ్డి, కోశాధికా రిగా సీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షు లుగా అహ్మద్‌హుస్సేన్, ఎండీ ఉస్మాన్, జాయింట్ సెక్రటరీగా సిద్ధిఖీ, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌరీసతీశ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు బీపీడీఏవీ పాఠశాల విద్యార్థులు ఎంపిక

సైదాబాద్, జనవరి 10: తెలంగాణ స్టేట్ లెవెల్ కబడ్డీ టోర్నమెంట్‌కు కంచన్‌బాగ్‌లోని బ్రహ్మ ప్రకాశ్ (బీపీడీఏవీ) పాఠశాల విద్యా ర్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ వీఎస్. ప్రశాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గౌరీ శంకర్‌రావు, డీఏవీ పాఠ శాల ఏఆర్ఓ వసంత ఎస్ రామన్ మాట్లా డుతూ,, సిద్దిపేటలో గురువారం నుంచి ఆది వారం వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు తమ విద్యార్థులు ఎంపిక కావటం సంతోషకరమ న్నారు. విద్యార్థుల్లో పోటీ తత్వం, గెలుపోట ములు సమానంగా స్వీకరించే స్వభావం, నాయకత్వ లక్షణాలను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు ఎంతోగానో ఉపకరిస్తాయని అన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల చైర్మన్ గౌరీ శంకర్‌రావు, ప్రిన్సిపాల్ వీఎస్. ప్రశాంత్ తదితరులు

తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పూజిత, రిషిత, హాసిని, నిషిత, సంజన, సహస్ర రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావటం హర్షిం చదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎల్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను వారు అభి నందించారు.

రాచకొండ కమిషనరేట్ పరిధి సీపీ సుధీర్ బాబు బుధవారం సాయం త్రం నాగోల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లుతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలని సూచించారు. **- మన్సూరాబాద్, జనవరి 10**

గోదాదేవికి ప్రత్యేక పూజలు

మూసారాంబాగ్ ఆండాళ్ నిలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు ఏ.లక్ష్మీదేవి, రామకృష్ణ తదితరులు

మలక్‌పేట, జనవరి 10: 37వ తిరుప్పావై ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మూసారాం బాగ్ ఆండాళ్ నిలయంలో గోదాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు, హారతి, మంగళ శాసనాలు, ప్రసాద వితరణ అనంతరం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. సాయంత్రం ఏడున్నర గంటలకు రిందాశరణ్య నాట్యమండలి యశో దవారి కళా బృందంతో నాట్యకళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆండాళ్ నిలయం నిర్వాహకురాలు ఏ.లక్ష్మీదేవి మాట్లా డుతూ.. డిసెంబర్ 17న ప్రారంభమైన తిరు ప్పావై ప్రవచనోత్సవాలు జనవరి14 వరకు కొనసాగుతాయని తెలిపారు. ధనుర్మాసోత్స వాల్లో గోదాదేవి కల్యాణంతోపాటు విశేష పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

కొత్తపేట డివిజన్ మారుతీనగర్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో మహిళలు వేసిన ముగ్గులు పరిశీలిస్తూ.. విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ లింగాల నాగేశ్వర్‌రావు, కాలనీ ప్రతినిధులు మల్లేశం, కామేశ్వర్‌రావు

- ఎల్బీనగర్, జనవరి 10

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రిన్సిపాల్ దనుంజయ్

మహేశ్వరం, జనవరి 10: మ హేశ్వరం మోడల్ స్కూల్ ప్రవేశాల కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ దనుంజయ్ ఒక ప్రకట నలో పేర్కొన్నారు. 6నుంచి 10వ తరగతి వరకు ప్రవేశాలు పొందేం దుకు ఈనెల12 నుంచి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. http://telanganam s.cgg.gov.in లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని వివరా లకు 98497 46567, 96031 50011లో సంప్రదించాలన్నారు.

రంగవల్లులతో అలరించిన మహిళలు

ఆర్కేపురం, జనవరి 10: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సరూర్‌నగర్ డివిజన్ డాక్టర్స్ కాలనీలోని శ్రీలక్ష్మి వైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అందమైన ముగ్గులు వేశారు. ప్రతిభ కనబరిచిన మహిళలకు బహుమతులు అందజేశారు. ప్రథమ బహు మతి సిరి, ద్వితీయ, తృతీయ విజేతలకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి వైట్ హౌస్ షాపింగ్ మాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది జగదీశ్ నేత, ప్రధాన కార్యదర్శి తడ్క రమేశ్ తదితరులు ఉన్నారు.

అష్టలక్ష్మి దేవాలయంలో ధనుర్మాసోత్సవాలు



పూజల్లో పాల్గొన్న చిలుక మధురాఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం, జనవరి 10 : ఆర్కేపురం డివి జన్ వాసవి కాలనీలోని అష్టలక్ష్మి దేవాల యంలో ధనుర్మాసం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు రాఘవాచార్యుల ఆధ్వ ర్యంలో హారతి పళురాం కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా 25 శ్రీవైష్ణవ దేవాల యాలకు సామాజిక సేవా వేత్త చిలుక ఉపేంద ర్‌రెడ్డి విశేష శేషమాలలు అందించారు. ఈ మాలలు 25 దేవాలయాల నుంచి తిరిగి ఊరే గింపుగా అష్టలక్ష్మి దేవాలయానికి తీసుకొచ్చి గోదారంగనాయక స్వామికి సమర్పించి.. దీపో త్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సోమ సురేశ్, కోశాధికారి ఐత అంజయ్యగుప్తా, చిలుక మధురాఉపేంద ర్‌రెడ్డి, మాలే శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, గౌరీశంకర్, పవన్ తదితరులు ఉన్నారు.

13న గోదా రంగనాథుల కల్యాణం

గోదారంగనాథుల కల్యాణం కరపత్రాలు ఆవిష్కరిస్తున్న చక్రవర్తులు

ఆర్కేపురం, జనవరి 10 : కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లోని శ్వేత గార్డెన్‌లో ఈనెల 13న గోదారంగనాథుల కల్యాణం వైభవంగా నిర్వహి స్తున్నట్లు లక్ష్మీనారాయణ సేవా సమితి ధార్మిక ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ నిర్వాహకు రాలు గురుమాతా దివ్యశ్రీ రమణ చక్రవర్తులు తెలిపారు. గోదా రంగనాథుల కల్యాణ మహో త్సవం కరపత్రాలను బుధవారం కొత్తపేటలో ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. గోదా అంటే గోవు, వాక్కు, ధనము, భూమి, ఆయుష్షు, ఆనందం, అధికారం ఇలా చాలా అర్థాలు వస్తాయని తెలిపారు. గోదా రంగ నాథుల కల్యాణంలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సేవా సమితి డైరెక్టర్ వెంకటరమణాచా ర్యులు, సభ్యులు గండి భాస్కర్, ఎం.వెంకటా చార్య, అనిత, మౌనిక, లావణ్య, నక్క రాంబాబు తదితరులు ఉన్నారు.

బీసీల డిమాండ్లను అమలు చేయాలి

జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

కాచిగూడ, జనవరి 10: రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న తరు ణంలో కులాల వా రీగా తక్షణమే చర్యలు చేప ట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి కోరారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సర్పం చ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వే షన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచా లని, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చేర్చిన బీసీల డిమాండ్లను వెం టనే అమలు చేయాల న్నారు. విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని ప్ర భు త్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీ య రంగాల్లో అన్యా యమే జరుగుతుందని, బీసీలంతా ఏకమై ప్రధాని మోదీని గద్దెదించే రోజు అసన్నమైం దని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.